
# సిలువను గూర్చిన మర్మము

## భాగం - 1

### పాఠము-2



బైబిలులోని

అత్యున్నతమైన సత్యములు

*నీ వాక్యమే సత్యము. యోహాను 17:17*

బైబిలులోని అత్యున్నతమైన సత్యములు

## పాఠము - 2

# సిలువను గూర్చిన మర్మము

### భాగం - I

**ముఖ్య గమనిక:** ప్రతి వేద వాక్య సూచనల కొరకు, దయతో మీ బైబిలు గ్రంథమును పరిశీలన చేసి సమగ్రముగా చదవండి.

ఈ పాఠనములోని వేద వాక్యములు చాల మట్టుకు చట్ట పూర్వకముగా ప్రచురణ చేయబడిన "కింగ్ జెమ్స్ వెర్షన్" (**Authorized KJV**) మరియు బైబిలు సొసైటీ ఆఫ్ ఇండియా వారు ప్రచురించిన(**BSI Telugu Version**) బైబిల్ గ్రంథము నుండి ఉన్నది ఉన్నట్లుగా వ్రాయబడియున్నది.

నేడు మనము ప్రభువైన యేసు యొక్క సిలువను గూర్చి ధ్యానించెదము!

మన ప్రభువు, తన సిలువ మరణము ద్వారా లోక రక్షకుడాయెను.



**యేసు క్రైస్తవులకు మాత్రమే రక్షకుడా?...లేక యావత్తు మానవాళికోసం రక్షకుడా?**

ఈ ప్రశ్నకు ఇవ్వబడే సమాధానము అస్పష్టముగానుండినను, విభిన్న సమాధానములచే తారుమారుగా వున్నది.



**ఆ ప్రశ్నకు సరియైన సమాధానమేది ?**

**అందులో వున్న వాస్తవమేమి ?**

ఈ ప్రశ్న కొరకైన జవాబు – **"సిలువను గూర్చిన మర్మము"** అనే పాఠము ద్వారా కనుగొందాం.

**ఈ విషయాన్ని ఎప్పుడైనా విన్నారా ?**

క్రింది వాక్యమును చదువుదాం–

**యోహాను 12 : 32**

"నేను భూమిమీద నుండి పైకెత్తబడినయెడల అందరిని నా యొద్దకు ఆకర్షించుకొందునని చెప్పెను."


ఈ వాక్యము యొక్క భావమేమి ?

అంతేకాక, ఇక్కడ "అందరిని నా యొద్దకు ఆకర్షించుకొందునని" చెప్పుట మనకు గమనార్హం.

ఎవరు ఈ "అందరు"?

ఈ మాట క్రైస్తవులకు మాత్రమే వర్తిస్తుందా ?

లేక లోక ప్రజందరికి వర్తిస్తుందా ?



"అందరిని నా యొద్దకు ఆకర్షించుకొందును" అను దానికి అందరు పరలోకమునకు ఎత్తబడెదరు అని అర్థమా ?

యేసు మనుష్యులందరిని పరలోకమునకు ఎత్తకుందునని సెలవిచుచున్నడా?

**ఈలాగున మనము ధ్యానించునపుడు ఇందుకు అవకాశము లేదనే అర్థమవుచున్నది.**

అలాగైతే, మొదట మనము యేసు ప్రభువు యొక్క మాటలకు నిజమైన భావమును తెలుసుకోవాలంటే, దానికి తరువాత వాక్యమును చదువాలి–

**యోహాను 12:33**

**"తాను ఏ విధముగా మరణము పొందవలసియుండెనో సూచించుచు ఆయన ఈ మాట చెప్పెను."**

ఔను, యేసు తన **సిలువ మరణమును** గూర్చియే ఇక్కడ మాటలాడెనని మనము తెలుసుకొను చున్నాము!

సిలువలో మరణించువారు **నేలమట్టము నుండి ఎత్తుగా** సిలువవేయబడుట మనకు తెలిసినదే.

**ఇదే మనము "PASSION OF CHRIST' సినిమాలో చూసియుండవచ్చును.**

**సరి, యేసు ప్రభువు తన సిలువ మరణము ద్వారా లోక ప్రజందరిని ఎలా తన యొద్దకు ఆకర్షించగలడు ?**

ఈ **"మర్మము"** గూర్చియే నేడు మనము తెలుసుకొననున్నాము.

ఇప్పుడు మనము యేసుప్రభువు జన్మ సందేశమును ప్రకటించిన దేవదూతల యొక్క వర్తమానము నుండి ఆరంభిద్దాం.

**లూకా 2 : 10**

**"అయితే ఆ దూత – భయపడకుడి,ఇదిగో ప్రజందరికి కలుగబోవు మహా సంతోషకరమైన సువర్తమానము నేను మీకు తెలియజేయుచున్నాను."**



ఇక్కడ యేసయ్య జన్మ ఎలాగున ప్రజందరికి సంతోషకరమైన వర్తమానముగా వుండగలదు?

ఇక్కడ చెప్పబడిన "ప్రజలందరు" అంటే ఎవరిని సూచించున్నది?

ఈ ప్రశ్నకు జవాబు క్రింద తెలిపిన వాక్యమును చదువుదాం.

**మత్తయి 1 : 21**

**"ఆమె యొక కుమారుని కనును, తన ప్రజలను వారి పాపము నుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను."**

ఔను, **"యేసు" అనగా రక్షకుడు** అని అర్థము.

ఆయన పేరు నందు చెప్పబడినట్టే ఆయన ప్రజలను రక్షించు **"రక్షకుడు"**!!



**అయితే ఆయున ఎలాంటి రక్షకుడు?**

**ఆయున రక్షించబోయే "తన ప్రజలు" ఎవరు ?**

**ఒకవేళ ఇది యూదులను మాత్రమే సూచించునా ?**



ప్రస్తుతం రక్షణపోందబోయే వారు లోకములోని మనుష్యులందరా లేక ఆయన పై నమ్మకముంచిన వారు మాత్రమేనా?

**ఈ ప్రశ్నలకు జవాబు ఎవరు చెప్పగలరు?**

**నిజాముగా యేసు ప్రభువు ఎవరి కొరకు మరణించెను?**

ఈ ప్రశ్నకు జవాబు, మన ప్రభువైన యేసు పలికిన మాటలోనే వున్నాయి.

**మార్కు 10 : 45**

**"మనుష్యకుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును, అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము ఇచ్చుటకు వచ్చెననెను."**

అతి **ముఖ్యమైన** ఈ వాక్యమే మనకు జవాబుగాను మరియు పాఠ్యాంశమునకు ఆధారముగాను వున్నది.

అయితే **"విమోచన క్రయధనము"** అనే మాటకు అర్థమేమి?

**"అనేకులు"** అనే మాట ఎవరిని సూచించుచున్నది?

మనము తెలుసుకుందాం-

దీనిని గూర్చి చూచినపుడు **అనేకులు** అనే మాట సంఖ్యలో **ఎక్కువ** మందిని సూచించవచ్చును కాని **అందరు అని అర్థమిచ్చుట లేదు !**

**మనము చదివిన వాక్యము యేసుక్రీస్తు యొక్క బలియాగమును గూర్చి అర్థమిస్తున్నాదా ? అలాగైతే యేసు అందరికోసం మరణించక, "అనేకులు" కోసం మరణించెనా ?**

ఇందువలన చాలామంది యేసుప్రభువును అంగీకరించి క్రైస్తవులుగా మారిన వారికోసం మాత్రమే మరణించెనని బోధించుచున్నారు.



యేసుప్రభువు ఒకనికి **రక్షకుడిగా** ఉండుటకు అతడు **వ్యక్తిగతంగా ఆయనను అంగీకరించి** క్రైస్తవునిగా మారవలెననుటయే **షరతు.**

**"అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము ఇచ్చుటకు వచ్చెననెను." అను వాక్యమునకు భావమిదేనా?**

అయితే యేసుప్రభువు పలికిన మాట అర్థముచేసుకోవాలంటే **"అనేకులు"** అనే మాట యొక్క **బైబిల్ అర్థమును** తెలుసుకోవాలి.

**రోమా 5 : 19**

**"ఏలయనగా ఒక మనుష్యుని అవిధేయత వలన అనేకులు పాపులుగా ఏలాగు చేయబడిరో, ఆలాగే ఒకని విధేయత వలన అనేకులు నీతిమంతులుగా చేయబడుదురు."**

ఔను, నిజాముగా ఈ వాక్యములో **"అనేకులు"** అనే మాట **అందరిని** అనే భావమునే ఇస్తుంది!

కాబట్టి యేసు అనేకులు కోసం కాక **అందరికోసం విమోచన క్రయధనంగా** తన్నుతాను అప్పగించెను. నిజముగా ఇక్కడ **"అనేకులు" అంటే అందరు.**

ఈ విషయాన్నే మనము క్రింది వాక్యము ద్వారా **నిర్ధారణ** చేసుకోవచ్చు.

**1 తిమోతి 2 : 5,6**

**"దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే. ఆయన క్రీస్తు యేసను నరుడు. ఈయన అందరికొరకు విమోచనక్రయధనముగా తన్నుతానే సమర్పించుకొనెను...."**

ఇక్కడ చాలా తేలికగా **స్పష్టముగా** చెప్పబడియున్నది!

## ఆయన అందరికొరకు విమోచన క్రయధనముగా తన్నుతానే సమర్పించుకొనెను.

ఇప్పుడు **"విమోచన క్రయధనము"** అనే మాటను అర్థమేమి?

ఈ మాటకు గ్రీకు పదము–

**ANTILUTRON (అంటిలుట్రాన్).**

ఆ మాటకు **"సరిసాటియైన ధర లేదా విలువ"** అని అర్థము.




ఏదైనా ఒక వస్తువు కొరకు ఖచ్చితమైన సమాన పరిమాణం గల మరియొక వస్తువు.

**ఉదాహరణకు:**

**బంగారు కడ్డీ కోరకు బంగారు కడ్డీ**

**లేదా,** ఒక కొలతకు ఖచితమైన సమాన మరియొక కొలత.





తరువాత అది మనలను ఒక ప్రశ్నకు తీసుకొనివచ్చును–

**అలాగైతే, ఒక్క మనుష్యుడైన యేసు అందరిని విమోచించు క్రయధనముగా తన్ను ఎలాగున బలియాగముగా అర్పించగలడు ?**

విమోచించు క్రయధనము అనే మాటకు అర్థం యేసు ఒక మనుష్యుని విమోచనకు మాత్రమే తన ప్రాణము సరిపోయేదిగా వుండును.

అయితే, ఎలా యేసు ప్రభువుని **లోక రక్షకుడని**... చదువుతున్నాము?



**ఇదెలా సాధ్యము?**



ఆయన లోక రక్షకుడనే వాస్తవమును క్రింద తెలిపిన వాక్యాము ద్వారా తెలుసుకుందాం-

**1 యోహాను 4 : 14**

**"మరియు తండ్రి తన కుమారుని లోక రక్షకుడుగా ఉండుటకు పంపియుండుట మేము చూచి, సాక్ష్యమిచ్చుచున్నాము."**

గమనించారా? ఇక్కడ స్పష్టముగా వ్రాయబడియున్నది.

యేసు ఎవని కొరకు ప్రాణత్యాగము చేయబోతున్నాడు? ఆ **ఒకనికి** దొరకు సమస్త మేలులు **మనుష్యులందరికి** లేదా లోకమంతటికి లభించును.


క్రింద నున్న వాక్యమును చదువుకొందాం.

**అపో. కా 17: 26**

**"యావద్భూమి మీద కాపురముండుటకు ఆయన యొకని నుండి ప్రతి జాతి మనుష్యును సృష్టించి.."**

ఔను, మనుష్యులందరు **ఒకే రక్తము** వలన నిర్మించబడి, **ఒకే తండ్రిని** కలిగియున్నారు.

**హవ్వ కూడా ఆదాము** నుండె **నిర్మించబడినది.**



**కాబట్టి మనమందరము ఒకరికొకరు బంధువుగా వున్నాము. మనకందరికున్న ఒకే "తండ్రి" ఆదాము.**

కావున ఆదాము ఒక **ముఖ్యమైన వ్యక్తిగా** వున్నాడు(**VIP**).

**(ఈ భూమికి మొదటి ముఖ్యమైన వ్యక్తి)**

- మనుష్యులందరికి **తండ్రి.**
- సకల జనులకు **తలలాంటి** నాయకుడిగా ఉన్నాడు.
- మనుష్యులకు **ప్రతినిధిగా** వున్నాడు.

**ఆదాము మానవ జాతికి అన్నియునై యున్నాడు.**

నిజంగా, ఆదామును గూర్చి మనమెలా అర్థము చేసుకోవాలంటే,

అతని విజయము మానవులందరి విజయము, అతని ఓటమి మానవులందరి ఓటమి.

- దీనిని ప్రతి ఒక **కుటుంబములో** చక్కగా చూడగలము..

ఇక్కడ **తండ్రిగా - ఆదామును, తల్లిగా- హవ్వను "పిల్లలుగా ఆదాము సంతతిని"-** అనగా **మనుష్యులందరిని** సూచిస్తున్నారు.

ఇలాగున **తండ్రి ప్రయత్నము మేలైనదైతే,** కుటుంబములోని పిల్లలు దాని **ఫలమును** పొందుకొని **సంతోషముగా** ఉండుదురు, కాని యెడల పిల్లలు మరియు కుటుంబములోని వారు **చెడు ఫలితాల ప్రభావము** వలన విచారమునకు లోనౌతారు.

**పై చెప్పిన విధముగా ఆదామునకు మరియు మానవ జాతికి తండ్రి పిల్లల సంబధము ఉండెను.**

ఔను, మనమిప్పుడు **ఆదాము** గూర్చి తెలుసుకొనుట అగత్యము–

**ఆదాము ఎవరు? దేవుడు ఆదామును ఎప్పుడు సృజించెను?**

ఇదే విషయాన్ని ఆదికాండము 1 : 26 నందు చూస్తున్నాము.

**ఆదికాండము 1 : 26**

"..మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము."

ఔను, ఇక్కడ మనుష్యుని సృష్టి ఎంత **చక్కగా** వివరింపబడియున్నది.

అయితే చాలామంది మనుష్యుడు **కోతి నుండి వచ్చెనను సిద్ధాంతమును** నేటికి నమ్ముచున్నారు...దీనిని ఒక్కసారి ఉహించి చూడండి.

**గొప్ప బైబిలు సంగతులను...ప్రజాదరణ పొందిన నమ్మకాలతో పోల్చి చూడండి!**



ఆదాము **పరిపూర్ణుడిగాను** మరియు తనలో **జీవముగలవాడిగాను** ఉండెను, అయితే **కొన్ని షరతులకు** లోబడి జీవించడానికి దేవుడు **హక్కులిచ్చేను.**

### ఆ షరతులేంటి ?

వాటిని గూర్చిన ఆదికాండము 2 : 16,17లో చూడొచ్చు.

### ఆదికాండము 2 : 16,17

**“మరియు దేవుడైన యెహోవా ఈ తోటలోనున్న ప్రతి వృక్ష ఫలమును నీవు నిరభ్యంతరముగా తినవచ్చును అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షలఫలమును తినకూడదు. నీవు వాటిని తినుదినమున నిశ్చయముగా చచ్చెదవని నరునికాజ్ఞాపించెను.”**

ఔను, దేవుడు యిచ్చిన ఈ ఆజ్ఞకు **విధేయత** అవస్యమై యున్నది .ఈ ఆజ్ఞను అతిక్రమిస్తే వచ్చే **శిక్షను** గూర్చి దేవుడు ఆదాము హవ్వకు ముందుగానే ప్రకటించెను. 17వ వచనములో చదువుదాం-

**“... తినుదినమున నిశ్చయముగా చచ్చెదవు”— vs-17**



కాబట్టి అవిధేయత = **పాపము ( 2 యోహాను 3:4)**

పాపము వలన కలిగే శిక్ష = **మరణము (రోమా 6 :23)**

ఇదియంతయు స్పష్టముగా వ్రాయబడియున్నది. అటు తర్వాత ఏమి జరిగెను ?

**ఆదాము, హవ్వ ఏదేను తోటలో ఎలా జీవించియుంటారు మీకు తెలుసా ?**

అక్కడ వారికి **సంతోషమును, పరమసుఖకరమైన** స్థితి ఉండెను.

ఇంటి బాడుగ కటవలయుననే చింత, ఉద్యోగ కష్టలు, డబ్బు సమస్యలు, భవిష్యత్తును గూర్చిన భయము, మొదలైన వాటి యొక్క **చింత లేకుండా సంతోషముతో** గడిపియుంటారు.

**జీవితము గూర్చి పోరాటము లేకుండా** ఉన్నరు.
ఆహారము సమృద్ధిగానే ఉండెను. అక్కడికి వెళ్లాల్సిందే వారు చెయ్యవలసిన పనిగా ఉండెను.
**సకల విధములైన రుచులు మరియు సువాసనలు గల కలిగియుండిరి.**

**<u>మీ కన్నులను కొన్ని నిమిషాలు మూసుకొని</u> ఏదేను తోట ఎలాగుండునో ఊహించి చూచండి.**



ఔను, అక్కడ ఆహారముగా సకల విధముల **ఫలముండెను.**

మనము వ్యాధి గ్రస్తులైనప్పుడు వైద్యుని సలహా మేరకు ఎప్పుడైనా ఒకసారి ఈ పండ్లను తినేవారము.

వాటిని తిని **స్వస్థత** పొందుచున్నాము.

ఎందుకంటే ఫలము **జీవసంబంధమైన ఆహారముగా** వున్నది!

ఆదాము హవ్వ జీవించుటకోసం ఫలమును ఆహారముగా తీసుకొన్నారు.

ఇలాగున ఆహ్లాదకరమైన పరిస్థితులో ఆదాము హవ్వ కలిసి ఫలమును తినియుందురు!

విశ్రాంతి సమయమున ఆదాము హవ్వకు జంతువులు,
పక్షులు ఇతర జీవరాసులకు **తాను పెట్టిన పేర్లను** చెప్పి నేర్పియుండవచ్చును **(ఆదికాం 2 : 19,20)**

ఇలాగున, వీరిద్దరు ఆ తోటలో దూరముగా సంచరించుచుండిరి.
ఒకరోజు హవ్వ **ఒంటరిగా** సంచరించుచున్నపుడు...

**.....ఆమె చూచినదేమిటి మీకు తెలుసా ?**

ఔను, ఒక సర్పము దేవుడు తినవద్దని చెప్పిన **మంచి చెడ్డ తెలివినిచ్చు చెట్టు** ఫలమును తినుచుండెను. **(ఆదికాండము 2 : 16,17).**

**అప్పుడు హవ్వ – ఆ సర్పము ఎలా మరణించునో** అని ఆసక్తితో చూస్తున్నది.ఆమె కూర్చొని చూస్తున్నది.... చూస్తున్నది... చూస్తున్నది...!

**..... అక్కడ ఏమి జరుగలేదు!**


ఇలాగున సర్పము **హవ్వతో మాటలాడినపుడు!**
మనము దీనిని గూర్చి క్రింది వాక్యములో చదివేదము–



**ఆదికాండము 3 : 1**

**"దేవుడైన యెహోవా చేసిన సమస్త భూజంతువులలో సర్పము యుక్తిగలదై యుండెను. అది ఆ స్త్రీతో - ఇది నిజమా ? ఈ తోట చెట్లలో దేని ఫలము నైనను మీరు తినకూడదని దేవుడు చెప్పెనా ? అని అడిగెను."**


ఇక్కడ సర్పము తన నాలుకతో మాటలాడెనా ?

 **ఖచ్చితముగా లేదు!**

ఎప్పుడైనా మీరు **మాట్లడే పామును** గూర్చి విన్నారా? ఖచ్చితముగా లేదు!

ఔను, ఇది వేరు విధమైన **సంభాషణ.**

ఇది మాటలతో కాక **క్రియ రూపమున** జరిగిన సంభాషణగా వుండును.

 **ఎందుకంటే మాట కంటే క్రియలే బలమైనది.**

ఇలాగున **"తినవద్దని"** చెప్పిన చెట్టు ఫలమును తిని **బ్రతికే వున్న సర్పము** యొక్క క్రియలు చూచిన హవ్వకు దేవుడు ఇచ్చిన ఆజ్ఞపై **ప్రశ్న లేపుటకు** కారణమాయెను.

అంతేకాక ఆమె **తన మనస్సులో** దేవుని ఆజ్ఞలను మరల ధ్రువీకరణ చేసుకొనుచున్నది. చదువుదాం-

**ఆదికాండము 3 : 2,3**

**"అందుకు ఆ స్త్రీ - ఈ తోట చెట్ల ఫలమును మేము తినవచ్చును అయితే తోట మధ్య నున్న చెట్టు ఫలమును గూర్చి దేవుడు -**

**మీరు చావకుండునట్లు వాటిని తినకూడదనియు, వాటిని ముట్టకూడదనియు చెప్పెనని సర్పముతో అనెను. "**

ఔను, దేవుని మాటలను హవ్వ చాలా స్పష్టముగా తన మనస్సులో వుంచుకొనియుండెను. వాస్తవానికి, దేవుడు చెప్పిన మాటకన్నా ఒక మాట అదనముగా చెప్పెను.

**"... వాటిని ముట్టకూడదు..."**

ఈ మాటలు **ఆదికాండము 2 : 16,17** నందు దేవుడిచ్చిన ఆజ్ఞలో **చెప్పబడలేదు**. అలాగైతే ఈ కార్యమును గూర్చి హవ్వ **కొంచెము ఎక్కువగానే** మాటలాడియున్నది.

**అప్పటి నుండి అదే స్త్రీలకు బహీనతగా మారిపోయినది.**

ఇలాగున, సర్పము యొక్క క్రియలు మరియు సాతాను యొక్క ఆలోచనల...యొక్క కలయిక వలన అది జరిగెను.

**ఆదికాండము 3 : 4-6**

**"అందుకు సర్పము - మీరు చావనే చావరు ఏలయనగా మీరు వాటిని తినుదినమున మీ కన్నులు తెరువబడుననియు, మీరు మంచి చెడ్డను ఎరిగినవారై దేవతలవలె ఉందురనియు దేవునికి తెలియుననియు స్త్రీతో చెప్పగా, స్త్రీ ఆ వృక్షము ఆహారమునకు మంచిదియు, కన్నులకు అందమైనదియు, వివేకమిచ్చు రమ్యమైనదియునై యుండుట చూచినపుడు ఆమె దాని ఫలములో కొన్ని తీసికొని తిని తనతో పాటు తన భర్తకును ఇచ్చెను అతడు కూడా తినెను."**



ఔను, "సర్పము ద్వారా వచ్చిన ఈ వంచనకరమైన అబద్ధము" హవ్వను వంచించినది.

**ఇదే మొదటి అబద్ధమాయెను.**

ఇలాగున సాతాను... **"అబద్ధమునకు జనకుడాయెను" (యోహాను 8 : 44)**



ఆదికాండము 3 : 1 లో సర్పముచే అడుగబడిన ప్రశ్న ద్వారా అవిధేయతయు, పాపమును ప్రవేశించెను.

ఇదే భూమి మీద లేచిన **మొదటి** ప్రశ్న- సర్పము ద్వారా **"అడుగాబడినది".**

కాబటి, ప్రశ్నను సూచించుటకు ఉపయోగించు గుర్తు కూడా సర్పము వంటి రూపమే కలిగియున్నది-

ఆదికాండము 3:6 వాక్యములో **ఆదాము కూడ తినెను** అని చదువుచున్నాము. కాని హవ్వ వలె ఆదాము **మోసగింపబడలేదు.** ఈ విషయాన్ని క్రింది వాక్యములో చదివినపుడు


**1 తిమోతి 2 : 14**

**"మరియు ఆదాము మోసపరచబడలేదు కాని స్త్రీ మోసపరచబడి అపరాధములో పడెను. "**

**ఆదాము మోసపరచబడలేదు అంటే ఎందుకు ఆ ఫలమును తినవలెను ?**


ఆదాము హవ్వ మీద కలిగియున్న **లోతైన ప్రేమను** బట్టియే **తన** ప్రియమైన **భార్యను విడిపోయి ఇక జీవించలేననే ఉద్దేశ్యముతో** అతడు ఆ ఫలమును తినెను.

నేడు అనేక దంపతులు విడిపోవుట తట్టుకోలేక **ఆత్మహత్య** చేసుకొనుచున్నారే !



అలాగే ఆనాడు ఆదాము కూడ **ఆత్మహత్య** చేసుకొనెను.

ఔను, ఆదాము హవ్వ కోసం **తన ప్రాణమును తానే స్వయముగా** అప్పగించెను అనగా వేరొక మాటలో చెప్పాలంటే తన భార్యకోసం ఆత్మహత్యనే చేసుకొన్నాడు..

 ఆదాము, హవ్వ సృష్టింపబడక **మునుపు వుండిన ఒంటరితనమును,** ఆమెతో కలిసియున్న దినమును **పోల్చి** చూసి ఒంటరిగా వుండుట కన్నా లోబడక చనిపోవుటయే ఎన్నుకొన్నాడు. ఆదాము మరల ఒంటరిగా వుండుట కంటే **అవిధేయతయందు మరియు మరణము నందు హవ్వను** వెంబడించుటకు ఎంచుకొనెను.

 **తర్వాత ఏమి జరిగెను ?**

దానికి జవాబు కోరకు క్రింది వాక్యమును చదువుదాం-

**రోమా 5 : 12**

**"ఇట్లుండగా ఒక మనుష్యుని(ఆదాము) ద్వారా పాపమును, పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో,**

ఔను, ఆదాము దేవునికి విరోధముగా పాపము చేసినందున అతడు మరణమునకు పాత్రుడయ్యెను. కాని వాక్యము చదివినపుడు..

**"... మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికి సంప్రాప్తమాయెను."**

## ఈ వాక్యము యొక్క అర్థమేమి ?

ఈ వాక్యమున మరణము అందరికి సంప్రాప్తమాయెను అని చదువుచున్నాము. అంటే అందరూ ఆదాము వలె పరిపూర్ణులుగా కలుగజేయబడి మనస్పూర్తిగా పాపము చేశారా ?

లేదే ! ఇక్కడ ఈ విషయము వినోదముగా వుండుట గమనించవలెను.క్రింది వాక్యమును చదువుదాం–

**ఆదికాండము 3 : 23, 24**

**“దేవుడైన యెహోవా అతడు ఏ నేలనుండి తీయబడెనో దాని సేద్యపరచుటకు ఏదేను తోటలో నుండి అతని పంపివేసెను. అప్పుడాయన ఆదామును వెళ్లగొట్టి ఏదేను తోటకు తూర్పుదిక్కున కెరూబులను, జీవవృక్షమునకు పోవు మార్గమును కాచుటకు ఇటు అటు తిరుగుచున్న ఖడ్గజ్వాలను నిలువబెట్టెను.”**



ఆదాము హవ్వ పాపము చేసినందున శిక్షావిధికి లోనై మరణమునకు పాత్రులుగా ఏదేను తోటలో నుండి **వెలివేయబడిరి.**


ఆ స్థితిలోనే వారు పిల్లలను కనిరనియు, వారిలో **మొదటివాడు కయీను** అనియు క్రింద తెలిపిన వాక్యము ద్వారా చదువగలము.

**ఆదికాండము 4 : 1**

**"ఆదాము తన భార్యయైన హవ్వను కూడినపుడు ఆమె గర్భవతియై కయీనును కని – యెహోవా దయవలన నేనొక మనుష్యుని సంపాదించుకొన్నాననెను."**

**కాని ఆదాము పిల్లలు పరిపూర్ణులుగా పుట్టలేదు.**

వారు పుట్టుకతో తమ తల్లిదండ్రులను **పోలియుండిరి.**



➡ **ఈ పాపమున మరియు మరణము ద్వారా శిక్షించబడిన స్థితి** తమ తల్లిదండ్రుల నుండి సంక్రమించినది.

ఈ విషయాన్ని క్రింది వాక్యము ద్వారా స్పష్టముగా చదువుచున్నాము.

**కీర్తన 51 : 5**

**"నేను పాపములో పుట్టినవాడను, పాపములోనే నా తల్లి నన్ను గర్భమున ధరించెను."**

**పుట్టుక** నుండే ఒక మనుష్యునికి  పాపము వచ్చెనని లేదా **వారసత్వమువల్ల సంక్రమించిన స్థితిని** ఈ వాక్యము స్పష్టముగా  చేప్పుచున్నది

**ఈలాగున లోకము తండ్రియైన ఆదాము ద్వారాను, తల్లియైన హవ్వ ద్వారాను పాపమును, మరణమనే తీర్పును స్వతంత్రించుకొనెను. అనగా, పాపము తరతరాలుగా సంక్రమించుచున్నది.**

దీనిని అర్థము చేసుకొంటే మనము యేసయ్య మాటను అర్థము చేసుకోగలము–

**లూకా 9 : 60**

**“...మృతులు తమ మృతును పాతిపెట్టుకొననిమ్ము...”**

ఇస్లామీయా సహోదరుడు వ్రాసిన...

**“బైబిల్ యందున్న తప్పిదములు”**

అనే పుస్తకములో  పై వాక్యమును ఉదహరించుచున్నాడు.

అందులో ఆ ఇస్లామీయా సహోదరుడు మృతుడైన ఒకడు ఎలా వేరొక మృతుని **పాతిపెట్టగలడు** అని ప్రశ్నిస్తున్నాడు.

అంతేకాక ఈ మాటతో బైబిల్‌ను **అవహేళన** చేసెను

నేడు **చాలామంది క్రైస్తవులు కూడా ఇలాగే కలవరపడుచు**, ఇస్లామీయుల అభిప్రాయము సరియైనదని పొరబడుచున్నారు.

## యేసు చెప్పిన మాటలలో వున్న సత్యమేమి?

ఆశ్చర్యము, **మరణించిన ఇద్దరు** లేదా మరణించిన ఒకడు ఎలాగున మరణించిన మరొకరిని పాతిపెట్టగలడు ?

అక్కడ **ఒకడు మరణించియుండాలి** మరొకరు **మరణస్థితిలో సజీవుడై** ఉన్నప్పుడే అది సాధ్యమగును.

ఔను, **మరణ శిక్షకు పాత్రులైన సజీవులైయున్న** లోకప్రజలను **యేసుప్రభువు మృతులుగా** ప్రస్తావిస్తున్నాడు, దేవుని దృష్టిలో వారు **"సజీవముగానున్న" మృతులు.** ఔను, మీరు **బ్రదుకుటకు యోగ్యత కోల్పోయి** యున్నారు.

ఇలాగున, మానవ జాతిలో **రెండు విధమైన మరణ స్థితి** యున్నది-

## "సజీవముగా ఉన్న" మృతులు

ప్రాణములు విడిచి మంటి పాలగును "సజీవముగ ఉన్న" మృతులు, అది మరణశిక్షా విధిలో ఉన్న మరియు క్రమంగా **మరణించుచున్న** మానవా జాతి యొక్క సజీవ సభ్యులకు సూచన.

## "మరణించిన" మృతులు

"మరణించిన" మృతులు,

అనగా అది తన ఆఖరి శ్వాసను విడిచి **మరణశిక్షను నెరవేర్చిన** వారికి

ప్రాణములు విడిచినవారు **మరల మంటి పాలగుదురని** వారిని గూర్చి చెప్పుదురు!!

కాబట్టి యేసు ప్రభువు ఇలా సెలవిచ్చెను -

**"(బ్రదికియున్న ) మృతులు తమ (మరణించిన)మృతులను పాతిపెట్టుదురు అనెను."**

మృతులైన మనుష్యులను మరల రక్షించుటకు ఏమి చేయవలెను ?

దేవుని నియమము గూర్చి క్రింది వాక్యము ద్వారా చదువుకొందాం.

**నిర్గమకాండము 21 : 23-25**

**"... ప్రాణమునకు ప్రాణము..."**

ఔను, ఇప్పుడు మనుష్యందరి విమోచన కోసం **ఒక్క మనుష్యుని** ప్రాణము బలియాగముగా లేక క్రయధనముగా అవసరమై యుండెను.

**.... ఒక ప్రాణమునకు బదులు ఒక ప్రాణము....**

ఇప్పటికిని దేశ స్వాతంత్ర్యము కోసం తమ ప్రాణాలను త్యాగము చేసిన

సమర యోధులు లేదా  త్యాగశీలులు చాలామంది వున్నారు.

ఆలాగే నేడు **మానవులందరి విమోచన** కోసం తమ ప్రాణం పెట్టుటకు **అనేకులు** ముందుకు రాకుండా పోతారా ?

**ఖచ్చితంగా చాలామంది వస్తారు !**

అయితే, ఆదాము సంతానమెవ్వరును ఆ క్రయధనముగా ఇవ్వబడే బలిగా **అర్హులుకారు.** ఎందుకు వారు అనర్హులు?

ఈ కారణమునే  క్రింది వాక్యము ద్వారా చదువుచున్నాము.



**కీర్తన 49:7,8**

"ఎవడును ఏ విధము చేతనైనను తన సహోదరుని విమోచింపలేడు, వాడు కుళ్లు చూడక నిత్యము బ్రతుకునట్లు వాని నిమిత్తము దేవుని సన్నిధిని ప్రాయశ్చిత్తము చేయగలవాడు ఎవడును లేడు."

.ఔను, ఇక్కడ ఒక విషయాన్ని చూశారా ! దీనికి గల కారణమేమి ?

ఆదాము సంతతిలో ఎవరును – ఆదాము పాపమునకు **పూర్వముండిన** పరిపూర్ణ స్థితికి **సమానులు కారు.**

కాబట్టే ఆదాము సంతతిలో **ఎవరును** మానవులను విమోచించలేకపోయిరి.

**ఆదామును మరియు మానవులందరిని రక్షించుటకు పరిపూర్ణ మనుష్యుడొకడు కావలెను.**

కావున, మానవ జాతిని మరణపు శిక్షా విధి నుండి **విమోచించుటకు రక్షణ క్రయధనమును** చెల్లించదగినవారెవరు ?

నిశ్చయముగా మానవులలో ఎవరును అర్హులు కాదు ?

తర్వాత **ఎవరు ముందుకు వచ్చి, సహాయము** చేసి రక్షించగలడు ?

ఔను, **దేవుడొక్కడే** ఇది చేయగలడు !

దేవుడు మానవులను ఎలాగున రక్షించెనని
క్రింది వాక్యము ద్వారా చదువగలము.

**హోషేయా 13 : 14**

**"పాతాళవశములో నుండి నేను వారిని విమోచింతును, మృత్యువు నుండి నేను వారిని విమోచింతును."**

దేవుడెలా ఇది చేస్తాడు ? – ఒక **విమోచకుని** పరలోకములో నుండి పంపి ఆ మానవులను విడిపించగలడు. చదువుదాం–

**యోహాను 3 : 16**

**"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారుని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను."**

ఔను, దేవుడు తన ఏకైక కుమారుడగు యేసు ప్రభువుని మానవులందరి కోసం విమోచన క్రయధనముగా **అర్పించెను.**

**అందరికి తెలిసిన** ఈ వాక్యము యొక్క **అంతరార్థము/నేపథ్యమును** అర్థముచేసుకొన్నారా?

సరిసాటియైన ధర లేదా క్రయధనముగా మానవుల కోసం తన కుమారుని అనుగ్రహించి, **లోకముపై అతిగొప్ప ప్రేమను** ఎలా వెల్లడిచేసెను.

**"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను."**

అదే సమయమున పరలోకమందున్న యేసుక్రీస్తు, మనుష్యుడగు ఆదామునకు

**సరిసాటియైన విమోచన క్రయధనముగా**

తన్ను ఎలా సమర్పించుకోగలడు ? చదువుదాం–




**అదే సమయమున పరలోకమందున్న యేసుక్రీస్తు, మనుష్యుడగు ఆదామునకు సరిసాటియైన విమోచన క్రయధనముగా తన్ను ఎలా సమర్పించుకోగలడు ? చదువుదం-**

కీర్తన 8 : 5

"దేవుని (మూలభాషలో దేవదూతల కన్నా) కంటె వానిని కొంచెము తక్కువ వానిగా చేసియున్నారు. మహిమా ప్రభావముతో వానికి కిరీటము ధరింపజేసియున్నావు."

ఔను, ఇక్కడ మనుష్యుని **దేవదూతల కంటె "కొంచెము"** తక్కువ వానికి సృష్టించెనని చదువుచున్నాము!

అలాగున్నప్పుడు **పరలోకము** నుండి వచ్చిన యేసు ఎట్లు ఆదామునకు **సరిసాటి క్రయధనముగా** వుండగలడు ?







**అంతేకాక ఆయన దేవదూతందరికన్నా పైవాడుగా ఉండెను కదా, మరి ఎలా ఆదామునకు సరిసాటియగు ప్రాణమునకు ప్రాణముగా వర్తించగలడు?**

## హెబ్రీ 2 : 9

"దేవుని కృప వలన ఆయన(యేసు) ప్రతి మనుష్యుని కొరకు మరణము అనుభవించునట్లు దూత కంటె కొంచెము తక్కువవాడుగా చేయబడిన యేసు మరణము పొందినందున...."

ఔను, యేసు ఆదాము వలె **పరిపూర్ణ మనుష్యుడిగా** లోకమునకు **వచ్చెను (లేక) మారెను.** అంతేకాక ఆయన ఈ లోకమందు జన్మించినపుడు – **హెబ్రీ 7:26లో** "పవిత్రుడును, నిర్దోషియు, నిష్కల్మషుడును, పాపులో చేరక ప్రత్యేకముగా ఉన్నవాడును..." మనకు సరిపోయినవాడు.



**యోహాను 1:3వ** వాక్యములో "కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలుగలేదు" అయియున్నప్పటికిని ఆయన మరియా గర్భంలో పిండం అయ్యాడు.

## ఫిలిప్పి. 2 : 7

"మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చెసికొనెను."


ఈయన "రెండవ ఆదాముగా" పిలువబడెను (1 కొరింథీ 15 : 45). ఈ లోకమున ఈ రెండవ పరిపూర్ణ మనుష్యునిగా జీవించెను !

"ఇందువిషయమై-ఆదామను మొదటి మనుష్యుడు జీవించు ప్రాణి ఆయెనని వ్రాయబడియున్నది. కడపటి ఆదాము జీవింపజేయు ఆత్మ ఆయెను."



కాబట్టి, ఆదామునకు సరిసాటియైన క్రయధనము
కనుగొనబడినది !
ఔను!.... "ప్రాణమునకు ప్రాణము" కనుగొనబడినది !

# ఇదియే విమోచన క్రయధన నియమము




మార్కు 10 : 45

"మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును, అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము ఇచ్చుటకు వచ్చెననెను."

మనము ఈ పాఠ్యాంశమును ముగించుకొనుటకు ముందుగా మన **మహారక్షకుని** గూర్చియు, ఆయన చేసిన **బలియాగము** యొక్క **లోతైన అర్థమును** ధ్యానించుకొందాం.

## "శరీరధారిగా" వచ్చుటకు ముందుగా యేసు ఏ స్థితిలో ఉండెను ?

### 2 కొరింథీ 8 : 9

"ఆయన ధనవంతుడైయుండియు మీరు తన దారిద్ర్యమువలన ధనవంతు కావలెనని, మీ నిమిత్తము దరిద్రుడాయెను. "



### దీని అర్థయేమిటి?

ఈ వాక్యము యొక్క విశదీకరణ మనమొక ఉదాహరణ ద్వారా తెలుసుకొనవచ్చు.

ఒకవేళ ఆదాము పరిపూర్ణ స్థితిలో సృష్టించబడి**న**దానిని మనము **100** శాతముగా పరిగణిస్తే ఆయన కుమారులైన కయీను, హేబేలు వాటి నుండి **కొంచెము తక్కువగా** ఉండవలెను అంటె **90 నుండి 95గా** వుంటారు.


అప్పటి నుండి ఆదాములో నున్న **పరిపూర్ణ స్థితి** నుండి క్రమేనా **అధిక అధికముగా నాశనము** చేయబడి,
ఇప్పుడు పతన స్థితిలో వున్నాము.

అంటే మన పరిపూర్ణ స్థితి ఇప్పుడు **10 మరియు 1** శాతము మధ్యలో వుండవచ్చు.

కొందరు ఇంకా అధిక పతన స్థితిలో ఉన్నారు, దిగజారిన మానవ బిచ్చగాళ్ళు మరియు రోజంతా సరా త్రాగుతూనే ఉండు త్రాగుబోతులు మరియు అల్లరిమూకలు దీనికంటె తక్కువగా **1/4, 1/2** శాతమునకు సమానముగా వుండవచ్చును. ఇలాగున మనము మానవ జాతిని పరిగణించగలము.

యేసు ప్రభువు యొక్క పరలోకమందలి దైవికమైన స్వభావము యొక్క పరిపూర్ణ స్థితిని **100,000గా** ఇంచుమించు లెక్కించెదము !!

ఈ విషయములను గూర్చిన చిత్రపటము క్రింద చూద్దాం.




ఔను, **100,000 కు 100కు** మధ్య నున్న తేడాను చూడండి. మన ప్రభువు **విమోచన క్రయధనముగా** అప్పగింపబడుటకు ఎలాంటి మహిమకరమైన స్థితిలో నుండి **తన్ను తాను తగ్గించుకొన్నాడు.**

ఔను, ఆయన **"ఐశ్వర్యసంపన్నుడగు"** ఉన్నత జీవితము నుండి తన్నుతాను ఎంతగానో **"హీనదశకు" తగ్గించుకొన్నాడు.**

ఇంకను యేసు చేసిన పరిపూర్ణ అనేక విషయాలను క్రింది వాక్యము ద్వారా చదువుకొందాం.

**ఫిలిప్పీ 2 : 7**

**"మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్నుతానే రిక్తునిగా చేసికొనెను. '**

**ఈ వాక్యము యొక్క భావమేమి ?**

ఒక చిన్న ఉదాహరణ ద్వారా మనము పై వాక్యములోని లోతైన అభిప్రాయమును తేలికగా తెలుసుకోగలము.

**నిజాముగా ఈ ప్రపంచము ఎంత పెద్దది?**

మనము జీవిస్తున్న ఈ భూమిమీద **అనేక జీవరాసులు జీవించుచున్నది !!**

ఇక్కడ **చేపల** ప్రపంచము, **జంతు** ప్రపంచము, **పక్షుల** ప్రపంచము, **పురుగుల** ప్రపంచము అని ఒక్కొక్క జీవరాశి ఒక్కో ప్రపంచము కలిగి యున్నది.

ఇందులో పురుగుల ప్రపంచములో ఒకరకమైన **జీవరాశి బొద్దింక:-**
ఈ బొద్దింక అందరిచే **అసహ్యించు** కొనబడే పురుగు.



**అసహ్యమైన, దుర్వాసన, కంపు కొట్టే** ప్రదేశాలలో మూలలో వీటిని చూడొచ్చు.

మనము ఈ **బొద్దింక లోకమును** గూర్చి చూశామంటే.

వాటి లోకము **వేగముగా వ్యాపించే** లోకము.

వాటికోసం **చీకటి** ప్రదేశాలు మూల ప్రాంతాలు వాటి యొక్క **నివాసము.**

వాటికి **కుటుంబము** ఉంటుందా?... అవి **చిన్నవి పెద్దవి భేదము** లేకుండా కుటుంబముగా జీవిస్తాయి.

**వాటి ఆహారము కొరకు చురుకుగా పనిచేస్తుంటాయి.**

ఇలాగున వేగవంతముగా వున్న అసహ్యకరమైన బొద్దింక కోసం **ఒక రక్షకుడు మరియు విమోచకుడు** కావాలనే పరిస్థితిని **ఉహించి** చూడండి!

మనుష్యులలో నుండి ఎవరైనా **బొద్దింక ప్రపంచమును మార్చుటకు తనకు తనే అప్పగించుకొని** ఆ బొద్దింక వలె మారి అనేక

ఆ బొద్దింక లోకమును విమోచించుట కొరకు భయంకరమైన మరణము పొందుటకు సమ్మతిస్తాడా ?

**మీరు వాటికి సిద్ధమా ?**



బొద్దింక **పరిస్థితిని**, వాటి **తిండిని** ఆలోచించి చూడండి, అవి వున్న **స్థలమును** చూశామంటే **ఖచ్చితంగా మనము ఒప్పుకొనము.**


**ఒక్కసారి దానిని గూర్చి ఉహించి చుడండి!**

**ఇలాగే పరలోకమందున్న మన ప్రభువైన యేసుకు భూమిమీద పాపుల పరిస్థితి ఆ బొద్దింక పరిస్థితి వలెనే కనబడెను.**

**ఔను బొద్దింక పరిస్థితి వలెనే కనబడెను.**

**ఔరా! ఎంత గొప్ప విమోచకుడు!**

మిమ్మల్ని మీరు ప్రతిరోజు క్రమేనా **దరిద్రులగుటను** ఊహించి చూడండి.



- **మీరు ఇష్టపడిన ఆహారము తినలేరు**
- **మీకిష్టమైన బట్టలు మరియు పాదరక్షలను వేసుకొనలేరు**
- **మీకిష్టమైన చోటికి ప్రయాణము చేయలేరు.**
- **అవసరమైతే మురికివాడలో నివసించవలసిన స్థితి కలుగును**

కాని మన ప్రభువైన యేసుక్రీస్తు మన కొరకు ఈ లోకమున సమస్తమును సహించుకొని జీవించెను.

**కాబట్టి దేవుడు ఆయనను లోకమందున్న ప్రజందరి కోసం విమోచన క్రయధనబలిగా అప్పగించెను- “ప్రాణమునకు ప్రాణము”**

మరియు మనుష్యుందరికోసం **దేవుడు నియమించిన** ఈ **సంపూర్ణ రక్షణ** యొక్క దైవిక నియమమును క్రింది వాక్యము ద్వారా తెలుసుకొనగము.

**1 కొరింథీ 15 : 21,22**

"మనుష్యుని ద్వారా మరణము వచ్చెను గనుక మనుష్యుని ద్వారానే మృతులు పునరుత్థానమును కలిగెను. ఆదాము నందు అందరు ఏలాగు మృతిపొందు చున్నారో, ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రదికింపబడుచున్నారు."


**ఔను! ఒక మనుష్యుని ద్వారా అందరికి** పాపము వచ్చినట్లు మనకు **ఒక** మనుష్యుని ద్వారానే **అందరికి విమోచన** కలిగినది.

ఈ **ఇద్దరు** ఎవరు అనే విషయాన్ని క్రింది వాక్యము తెలుపుచున్నది.

**1 కొరింథీ 15:22** – "ఆదాము నందు అందరు ఏలాగు మృతిపొందుచున్నారో, ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రదికింపబడుచున్నారు."

## పై తెలిపిన వాక్యములో చెప్పబడిన "అందరు" ఎవరు ?

ఔను, వీరు ఆదాము సంతతి యగు **ప్రపంచములోని మానవ జాతి.**



నేడు వీరిని హిందూవులు, ముస్లిములు, బౌద్ధమతస్తులు, జైన్ మతస్తులు, క్రైస్తవులు, నాస్తికులు, అని అనేక మతమును అవలంబించినవారుగా పిలువబడుచున్నారు.

**ఔను, ఇదే అతిగొప్ప సువార్త !**

**"ఇదిగో ప్రజలందరికిని కలుగబోవు మహాసంతోషకరమైన సువర్తమానము మీకు తెలియజేయుచున్నానని" లూకా 2 : 10లో చెప్పబడిన సువార్త.**

**ఔను, ఆదాము సంతతికి ఈ వాక్యమే రుజువు!**

యేసుక్రీస్తు మరణము ద్వారా వచ్చే **ఆశీర్వాదము, సంతోషమును** పొందుకొనుటకు **ఆదాము సంతానముగా ఉంటే చాలు.**

యేసుక్రీస్తు సిలువ మరణము ఆదాము ద్వారా వచ్చిన సంతతి యగు **మానవులందరి** కోసం అనే మాట చూస్తున్నాము.

ఇక మనము మొదట చదివిన వాక్యాన్ని మరలా చూద్దాం

**యోహాను 12: 32**

**"నేను భూమిమీద నుండి పైకెత్తబడిన యెడల అందరిని నా యొద్దకు ఆకర్షించుకొందునని చెప్పెను."**

ఔను, నేడు మానవాళి శిక్షా విధి నుండి **యేసుప్రభువు** ఎలాగున సిలువ మరణము ద్వారా **"సర్వలోక ప్రజలను తనవైపు ఆకర్షించుకొనుననియు"** లేదా **విమోచించెననియు లేదా అందరిని రక్షించెననియు,** చూశాము.

దేవుడు తన కాలమున **మనుష్యులందరిని** మరణశాసనము నుండి విడిపించి తన రక్తము ద్వారా **పునరుత్థానమును గూర్చిన నిరీక్షణను** ఇచ్చెనని చూశాము.

**ఔను, మరణము నుండి అందరూ పునరుత్థానములో లేచెదరు.**
**ఈ సువార్తను మీ ఇరుగుపొరుగువారికి మరియు స్నేహితులందరికి చెప్పండి.**



అయితే, ఈ **పునరుత్థానము** ఎలా నెరవేరుతుంది... అప్పటి పరిస్థితులు **ఎలాగుండును** ?

ఔను, ఈ రోజు **పాఠ్యాంశముగా విమోచన క్రయధనమును** గూర్చి చదివితిమి.


ఇది **“సిలువను గూర్చిన మర్మము”** అను పాఠము యొక్క మొదటి భాగము.

మనము రెండవ భాగమునందు విమోచన క్రయధనము యొక్క **క్రియలు వాటి లాభమును** గూర్చి తెలుసుకొందుము గాక !

**ఆమెన్ !**



For Private Circulation Only




NOT FOR SALE

For more Subjects contact: MESSENGERS OF CHRIST  E-mail: thekingdom1_6@yahoo.com